క్లుప్తంగా

నేటి నుంచి చేనేత వస్త్ర ప్రదర్శన

బోట్‌క్లబ్: కాకినాడ ఎస్‌ఆర్‌ఎంటీ ఫంక్షన్ హాల్‌లో శనివారం నుంచి 11 వరకూ నిర్వహిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శనను జయప్రదం చేయాలని కలెక్టర్ షణ్మోహన్ సగిలి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చేనేత పరిశ్రమ తరతరాలుగా అభివృద్ధి చెందిన గొప్ప సాంస్కృతిక వారసత్వమన్నారు. ఇది జీవనోపాధి కార్యకలాపాలతో పాటు మానవ సృజనాత్మకతను ప్రదర్శించే గొప్ప మార్గం అన్నారు. జిల్లాలోని ఉప్పాడ జిందానీ చీరలు సాంస్కృతిక, కళాత్మక సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. భారత ప్రభుత్వ సమన్వయంతో చేనేత కార్మికుల అభివృద్ధికి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్, ప్రచారం కల్పించాలనే ఉద్దేశంతో ఏపీ చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో కాకినాడలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కాకినాడ ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బుద్ధునిగా సీతారామస్వామి



బోట్‌క్లబ్: ధనుర్మాస వ్రత మహోత్సవాలు, రజిత దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న సీతారామస్వామి శుక్రవారం బుద్ధావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొన్నారు.

దేవాలయం వీధిలో..



బోట్‌క్లబ్: ధనుర్మాస వ్రతమహోత్సవాలు, రజిత దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా స్థానిక దేవాలయంవీధిలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి శుక్రవారం బుద్ధావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో జైలు, జరిమానా

కాకినాడ లీగల్: మద్యం తాగి బైక్ నడిపిన కేసుల్లో ఆరుగురికి రెండు రోజులు చొప్పున జైలు, 8 మందికి జరిమానా విధిస్తూ కాకినాడ మూడో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వి.నరసింహారావు తీర్పు చెప్పారు. వివరాల్లోకి వెళితే కాకినాడ ట్రాఫిక్-1, 2 పోలీసు స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. శుక్రవారం కోర్టులో హాజరుపర్చగా ఆరుగురికి రెండు రోజులు చొప్పున జైలు, 8 మందికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

సారా స్వాధీనం

కాకినాడ రూరల్: కాకినాడ నార్త్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాకినాడ రూరల్ గుత్తులవారిపాలెంలో జరిపిన దాడుల్లో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్టు సీఐ కె.రామ్మోహనరావు శుక్రవారం తెలిపారు. గుత్తులవారిపాలెంలో నాటుసారా తరలిస్తున్న కొప్పిశెట్టి వెంకటలక్ష్మిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు. ఈ దాడిలో ఎస్సై ఎంపీబీ కుమార్, హెడ్ కానిస్టేబుల్ వి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కె.జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

సామర్లకోట: జిల్లా స్థాయిలో శుక్రవారం నిర్వహించిన సైన్సు ఫెయిర్‌లో స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు తమన్నా, వందనలు ప్రథమ బహుమతులు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం యు.మీనామాధురి తెలిపారు. ఇటీవల మండల, జిల్లా స్థాయిల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి సైన్సు ఫెయిర్‌కు ఎంపిక అయ్యారని హెచ్‌ఎం తెలిపారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన సైన్సు టీచర్‌ను ఎంపీటీలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య, హెచ్‌ఎం అభినందించారు.

ఆధునిక హంగులతో హోండా యాక్టివా



హోండా వాహనాలను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ రాంబాబు

బోట్‌క్లబ్ (కాకినాడసిటీ): కాకినాడ మెయిన్‌రోడ్డులోని శ్రీదేవి హోండా షోరూమ్‌లో శుక్రవారం హోండా జపనీస్ టెక్నాలజీ తయారుచేసిన యాక్టివా 125, ఎస్పీ 125 వాహనాలను డీఎస్పీ రాంబాబు ఆవిష్కరించారు. షోరూమ్ డైరెక్టర్లు ద్వారంపూడి దుర్గారెడ్డి, ద్వారంపూడి శివధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రెండు వాహనాలు భారత్ పొల్యూషన్ ప్రమాణాలతో తయారైనట్లు చెప్పారు. 125 సీసీ ఇంజిన్ కలిగి, బ్లూటూత్, కాల్ ఆన్సర్, నేవిగేషన్ గల ఫుల్లీ డిజిటల్ మీటర్లు, యూఎస్‌బీ సెల్ చార్జింగ్ ప్రత్యేకతలు, ఫ్రంట్ డిస్క్‌బ్రేక్ సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈ మోడళ్లు సరికొత్త రంగుల్లో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సిఐ అప్పలనాయుడు, షోరూమ్ మేనేజర్ జి.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సాగర తీరాన 'గీతా విహారం'

- పాతికేళ్లుగా వేలాది మందికి బోధన
- దేశ వ్యాప్త పోటీల్లో ఉత్తమ బహుమతులు
- గీతను విశ్వవ్యాప్తం చేస్తున్న ఉపాధ్యాయిని నాగమణి



విద్యార్థులకు భగవద్గీత బోధిస్తున్న గీతా మణి



బృందాన్ని అభినందిస్తున్న ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు



రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న విద్యార్థులు



గీతా విహార్ ఆధ్వర్యంలో గొబ్బిళ్ల ఉత్సవం

కాకినాడ క్రైం: సాగర సమీరం గీతా సారమై ఓ తదాత్మ్యతకు తీసుకువెళ్తోంది. తనువును పులకింపజేస్తూ జీవిత లక్ష్యాన్ని తెలుసుకోమంటూ అంతః లోచనాలను మేలుకొలపమని మనసును తట్టి లేపుతోంది. జగద్గురువైన శ్రీకృష్ణుని ఉవాచను ఉచ్వాసగా చేసుకుని గత కాలపు కర్మఫలితాలను నిశ్వాసగా విడిచిపెట్టమంటోంది. ఆ భగవానుని గీతను దాటకుండా మరుజన్మకు అవకాశం లేని జ్ఞానాన్ని సాధించమని ఉద్బోధిస్తోంది. ఈ ఉపోద్ఘాతమంతా గీతాబోధే జీవిత లక్ష్యంగా చేసుకుని గీతామణిగా సుప్రసిద్ధురాలైన గ్రంధి నాగమణి గురించి. ఓ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయినిగా సేవలందిస్తున్న ఆమె భగవద్గీతా ప్రచారంలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు.

ఐదు వేల మందికిపైగా బోధన

పాశ్చాత్య పోకడలతో గతి తప్పుతున్న ఎందరో యువకు భగవద్గీత చూపే సన్మార్గాన్ని వివరిస్తున్నారు. నయాపైసా ఆశించకుండా గీతా శ్లోకాలను వారికి అర్థమయ్యేలా చెప్తూ పాతికేళ్లుగా ఆధ్యాత్మిక సేవ చేస్తున్నారు. ఇప్పటికి సుమారు ఐదు వేలకు పైగా పిల్లలు, పెద్దలకు గీతాసారాన్ని బోధించారు.

దేశ వ్యాప్తంగా పోటీలకు

ఆమె వద్ద శిష్యరికం చేసిన ఎందరో పలు పోటీల్లో విజేతలుగా నిలిచి కాకినాడ కీర్తి ప్రతిష్టలను దేశ వ్యాప్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, ఇస్కాన్, శృంగేరి పీఠం, దత్త పీఠం, ఎగ్మోర్ యూనివర్సిటీ, సంస్కృత యూనివర్సిటీ, విశ్వ హిందూ పరిషత్, గీతా ప్రచార్ సమితి, రమణ ఆశ్రమం నిర్వహించిన, నిర్వహిస్తున్న భగవద్గీత, ఆధ్యాత్మిక అంశాలకు సంబంధించిన పరీక్షలు, వక్తృత్వ, వ్యాసరచన, నాటికలు తదితర పోటీలలో పాల్గొంటున్నారు.

గీతతో పాటు ఇంకెన్నో

మహాభారత సంగ్రామం వేళ రక్తపుటేరుల్లో తడిసిముద్దయి నేరకొరుగుతున్న తమ వాళ్లను చూసి అర్జునుడికి శ్రీ కృష్ణ పరమాత్ముడు చేసిన ఉవాచే భగవద్గీత. 700 శ్లోకాల్లో ఈ అద్భుతాన్ని పొందుపరిచారు. ఈ శ్లోకాలతో పాటు భాగవత పద్యాలు, శతకపద్యాలు, కృష్ణ శతక పద్యాలు, రామాయణ, భారత, భాగవత కథలు, పంచతంత్ర కథలు, తెనాలి రామలింగడి కథలు, ఏ పండగ వస్తే ఆ పండుగ విశిష్టతలను ఆమె బోధిస్తుంటారు. గీతా విహార్ పేరుతో శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పి ఉచిత బోధన అందిస్తున్నారు. ఆధ్యాత్మిక పరిమళాలను విస్తరిస్తున్న గత ఏడాది అక్టోబర్‌లో ఈ అంశంపై డాక్టరేట్ అందుకున్నారు.

సంక్రాంతికి ప్రత్యేకం

ఈ నెల 1వ తేదీ నుంచి సంక్రాంతి వరకు గీతా విహార్ ఆధ్వర్యంలో అదనంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నారాయణి బోధన, గొబ్బిళ్ల పండుగ, గీతా పారాయణతో పాటు మరెన్నో తెలుగు సంప్రదాయాలు పరిఢవిల్లే బృహత్కార్యాలకు శ్రీకారం చుట్టారు.సంక్రాంతి ముగిసే వరకు ఇవి సాగనున్నట్టు గీతా మణి తెలిపారు.

స్టేట్ టాపర్లు...

గీతా విహార్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాపర్లుగా నిలిచారు. వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్ 25న నిర్వహించిన పోటీల్లో సబ్ జూనియర్స్ విభాగంలో సిద్ధార్థ స్టేట్ ఫస్ట్ సాధించాడు. జూనియర్స్ విభాగంలో శ్రీ నిత్య ప్రకాశిని, హైస్కూల్ విభాగంలో శ్రీకాంత్ స్టేట్ ఫస్ట్ రాగా, రిత్విక్ స్టేట్ సెకండ్, కాలేజ్ విభాగంలో రత్నశ్రీ స్టేట్ సెకండ్, మహిళా విభాగంలో శ్రావణి స్టేట్ ఫస్ట్ సాధించారు.

కోవిడ్‌లో దైవ చింతన దిశగా

కోవిడ్ వేళ ఎంతో మంది ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేశారని గీతా మణి అన్నారు. వరుస మరణాలు, చోటు చేసుకున్న విపరీతాలను తట్టుకోలేక ఎందరో ఆధ్యాత్మిక బాటపట్టారనీ, ఈ క్రమంలో భగవద్గీతను అనుసరించిన వారు ఎందరో ఉన్నారని ఆమె తెలిపారు. అప్పటి నుంచి గీతా సాధనపై మరింత అవగాహన పెరిగిందన్నారు.

ఏ రంగంలో అయినా రాణించగలం



గీత అంతరార్థం గ్రహించి, శ్లోకాలపై పట్టు సాధిస్తే ఏ రంగంలోనైనా సునాయాసంగా రాణించగలం. భాషపై పట్టుతో పాటు, కొత్త విషయాలు, కొత్త భాషలు నేర్చుకునే నైపుణ్యం వృద్ధి అవుతుంది. గీతా పోటీల్లో రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలవడం గర్వంగా ఉంది. యువత ఈ దిశగా అడుగులు వేయాలి.

– శ్రావణి గొర్లి, గీతా విహార్ విద్యార్థిని, కాకినాడ

శిక్షణతో పాటు సేవ



పాతికేళ్లుగా గీతా బోధనలో ఉన్నాను. పూర్తి ఉచితంగా శిక్షణ ఇస్తున్నాను. గీతా విహార్ సనాతన ధార్మిక సేవా పరిషత్ పేరుతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. శిక్షణ తీసుకుంటున్న వారి సహకారంతో గర్భిణిలకు పోషకాహారం, పేద విద్యార్థుల చదువులు, నిరుపేదల వైద్యం వంటివి చేపడుతున్నాం. నాలుగేళ్ల నుంచి 85 ఏళ్ల మధ్య ఉన్నవారు శిక్షణ పొందుతున్న వారిలో ఉన్నారు. దేశంలో పలు రాష్ట్రాలతో పాటు ఆస్ట్రేలియా, అమెరికా, జర్మనీలో స్థిరపడ్డ తెలుగువారికి ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నా. గీత నేర్చుకోవాలనుకునేవారు 98668 81548 నంబరులో సంప్రదించవచ్చు.

– గ్రంధి నాగమణి, భగవద్గీత బోధకురాలు, గీతా విహార్, కాకినాడ

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం



కొరిపల్లిలో రెవెన్యూ సదస్సు గురించి వివరిస్తున్న అధికారులు

కరప: రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గాప్రసాద్ అన్నారు. మండలం కొరిపల్లి, జెడ్.భావారం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆయన మాట్లాడారు. భూ విస్తీర్ణంలో వ్యత్యాసాలున్నా, పాస్ పుస్తకాల్లో తప్పుగా నమోదైనా, సబ్ డివిజన్, మ్యుటేషన్ వంటి సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే, వాటిని పరిశీలించి, సరిచేయడం జరుగుతుందన్నారు. కొరిపల్లి సర్పంచ్ పలివెల నాగేశ్వరరావు, మండల సర్వేయర్ ఎస్.రూపావతి, వీఆర్వో పీవీవీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ జట్టుకు సంధ్యారాణి



సంధ్యారాణిని అభినందిస్తున్న ఎంఈఓలు

కరప: రాష్ట్ర సాఫ్ట్‌బాల్ జట్టుకు మండలం పెద్దాపురప్పాడు బిరుదా సూర్యనారాయణ (ఫకీర్రావు) జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని కె.సంధ్యారాణి ఎంపికైనట్టు హెచ్‌ఎం ఎస్ఎస్ఎస్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. కాకినాడ డీఎస్ఏ క్రీడా మైదానంలో గత నవంబరులో జరిగిన అంతర్‌జిల్లాల పోటీలలో సాఫ్ట్‌బాల్ అండర్-17 విభాగంలో పోటీలు జరగగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు తరపున సంధ్యారాణి పాల్గొని జట్టు ప్రథమ స్థానం సాధించడంలో కీలకపాత్ర పోషించింది. దీంతో ఆమెను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి ఆదివారం నుంచి 9వ తేదీ వరకు మహారాష్ట్రలో జరిగే అండర్-17 ఎస్‌జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు శుక్రవారం పంపినట్టు హెచ్‌ఎం తెలిపారు. ఆమెతో పాటు, ఆమెకు తర్ఫీదునిచ్చిన పీడీ బీవీవీఎస్ ప్రసాద్‌లను ఎంఈఓలు కె.బుల్లి కృష్ణవేణి, పి.సత్యనారాయణ తదితరులు అభినందించారు.

ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి



రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో సావిత్రీబాయి పూలే చిత్ర పటానికి నివాళులు



ఇంద్రపాలెంలో ఐద్వా ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుక



నన్నయ ఎంఎస్‌ఎన్ పీజీ సెంటరులో సావిత్రీబాయి చిత్ర పటానికి నివాళులు

కాకినాడ రూరల్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి పోరాడిన సావిత్రీబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి చిత్ర పటానికి విశ్రాంత ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, అడబాల రత్నప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణరాజు, రెడ్నం రాజా తదితరులు నివాళులర్పించారు.

ఇంద్రపాలెంలో..

ఇంద్రపాలెం అల్లూరి సీతారామరాజు సెంటరులో భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) ఆధ్వర్యంలో సావిత్రీబాయికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, రమణ, పద్మ, లోవ, అప్పయ్యమ్మ, అమ్మాజీ, లక్ష్మి, రామలక్ష్మి, ఉదయ, రత్నకుమారి, దుర్గ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



సావిత్రీబాయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ

ఎంఎస్‌ఎన్ పీజీ సెంటర్‌లో..

అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్‌ఎన్ పీజీ సెంటర్‌లో సాయిత్రీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ఎం.కమలకుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోచయ్య, అధ్యాపకులు హారిక, రాధా మాధవి, స్టీఫెన్, విజయశ్రీ తదితరులు సావిత్రీబాయి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.

స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): స్త్రీలను గౌరవించడం మన సాంప్రదాయమని జేఎన్‌టీయూకే ఇన్‌చార్జి వీసీ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. జేఎన్‌టీయూకేలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాల్లో పాల్గొని ఐఎస్‌టీ భవనం వద్ద ఉన్న ఆమె విగ్రహానికి నివాళులు అర్పించారు. మహిళలు విద్యను అభ్యసించి జీవితంలో ఆర్థికంగా స్థిరపడితే తన కుటుంబానికి వెన్నుముకగా నిలుస్తారన్నారు. విద్యార్థినులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ డైరెక్టర్ రత్నకుమారి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్ర, డైరెక్టర్లు బీటీ కృష్ణ, ఎస్సీఎస్టీ లైజన్ ఆఫీసర్ కుమారస్వామి పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలి

- ఐలూ జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి
- క్యాలెండర్ ఆవిష్కరణ



న్యాయవాదుల ఐలు క్యాలెండర్ ఆవిష్కరణ

కాకినాడ లీగల్: తరుచూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని అలిండియా లాయర్స్ యూనియన్(ఐలూ) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మేడపాటి ధర్మారెడ్డి అన్నారు. కాకినాడ బార్ అసోసియేషన్‌లో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు ముత్తింటి విశ్వేశ్వరరావు, చెక్కా శ్రీనివాస్, బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ, ఐలు జిల్లా అధ్యక్షుడు మేడపాటి ధర్మారెడ్డి, కాకినాడ అధ్యక్షుడు పి.రామచంద్రరాజు, సీనియర్ న్యాయవాదులు ఎం.మోహన్ మురళీ, పేపకాయల రామకృష్ణ ఆలిండియా లాయర్స్ యూనియన్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలు నాయకులు మేడపాటి ధర్మారెడ్డి, పి.రామచంద్రరాజు, కె.నాగజ్యోతి మాట్లాడుతూ అనంతపురం త్రీ టౌన్ సీఐ తమ పరిధిని దాటి సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని న్యాయవాది వీవీ శేషాద్రి వివరణను పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తించడంతో సదరు న్యాయవాది ఒత్తిడికి గురై గుండెపోటుతో చనిపోవడం విచారకరమన్నారు. దేశవ్యాప్తంగా అత్యధిక సభ్యత్వంతో ఉన్న న్యాయవాదుల సమస్యలతో పాటు ప్రజల సమస్యల కోసం కూడా పోరాడుతోందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజల పౌరహక్కుల కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కెవీ ప్రతాప్‌కుమార్, పెంకే శ్రీదేవి, ధనుంజయ్, శివ, టి.రమాదేవి, దమయంతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏ నూతన కార్యవర్గం ఎన్నిక



ఐడీఏ కార్యవర్గ సభ్యులు


బోట్‌క్లబ్: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ కాకినాడ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం స్థానిక విద్యుత్‌నగర్‌లో నిర్వహించారు. కార్యవర్గం ఎన్నిక అనంతరం సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ సీనియర్ సభ్యులు నాగేంద్ర అధ్యక్షత వహించారు. 2024–25 సంవత్సరానికి అసోసియేషన్ అధ్యక్షుడిగా వీవీ రావు, గౌరవ కార్యదర్శిగా అడ్డాల సత్యనారాయణ, కోశాధికారిగా కిరణ్, కన్వీనర్‌గా సిరాజ్, శ్రీవల్లి, మహిళా చైర్మన్‌గా దీప, పద్మావతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వీవీ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం కాకినాడ పరిసర ప్రాంతాల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత దంత వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల నాటడం, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	డేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	నవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్నెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మనందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంపీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

సురభి శారదకు సావిత్రీబాయి జాతీయ పురస్కారం



బాలాజీచెరువు: నగరానికి చెందిన రోటరీక్లబ్ పూర్వ అధ్యక్షురాలు, చేయూత జిల్లా అధ్యక్షురాలు సురభి శారద సావిత్రిబాయి పూలే జాతీయ పురస్కారానికి ఎంపికైయారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్‌పీఎల్‌టీ) ఏటా అందజేసే ఈ అవార్డు గుంటూరులో జనవరి 19న అందజేయనున్నారు. గత 30 ఏళ్లుగా విద్యారంగంలో విశేష కృషిచేస్తూ విద్యార్థులను దేశ విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో నిలిపి ఉజ్వల భవిష్యత్‌కు కృషిచేస్తున్న శారద సేవలు గుర్తించి అవార్డుకు ఎంపికచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమెను పలువురు రోటరీక్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మరిడమ్మకు బంగారు, వెండి పుష్పాలతో పూజ

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు చేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ఎస్పీ పరామర్శ



లోవరాజు ఆరోగ్య స్థితిని తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

కాకినాడ క్రైం: గంజాయి తరలిస్తున్న నిందితులను పట్టుకోవడంలో ప్రాణాలకు తెగించి పోరాడి, వారి కారుతో ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన కిర్లంపూడి కానిస్టేబుల్ ఆర్.లోవరాజును ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరామర్శించారు. శుక్రవారం కాకినాడలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజును కలిసి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్యులతో మాట్లాడి కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్ల బహూకరణ



కరప గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు సీలింగ్ ఫ్యాన్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు, మాజీ సర్పంచ్

కరప: స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయానికి రోటరీక్లబ్ వితరణతో సీలింగ్ ఫ్యాన్లు సమకూరాయి. కరపలోని గురుకుల పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు బహూకరించాలని మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు కాకినాడ రోటరీక్లబ్ ప్రతినిధులకు తెలిపారు. రోటరీ క్లబ్ ప్రతినిధులు ఎ.వెంకటేశ్వరరావు (బాబీ), కల్యాణచక్రవర్తి స్పందించి 15 సీలింగ్ ఫ్యాన్లను శుక్రవారం మాజీ సర్పంచ్ తాతీలుతో కల్సి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కేవీ కృష్ణారావుకు అందజేశారు.